


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

## తెలంగాణ

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.

ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.

సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి-4 సంచిక-334 | హైదరాబాద్ | సంపాదకులు బి. అనిల్ కుమార్ | సోమవారం 10, మార్చి 2025 | హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-



## యుద్ధ ప్రతిపాదికన ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక

- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- కలెక్టర్లతో సమీక్ష సమావేశం
- త్రాగునీరుకు ఎలాంటి కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి.
- వరంగల్ జిల్లాలోని ఎయిర్ పోర్ట్, ఔటర్ రింగ్ రోడ్డు,
- ఇన్నర్ రింగురోడ్డుకు భూసేకరణను వేగవతం చేయాలి

వివరాలు 2లో..

## త్యాగానికి మారుపేరు.. కొండా లక్ష్మణ్ బాపూజీ

### సిఎం రేవంత్ రెడ్డి

అక్షర విజేత, హైదరాబాద్



త్యాగానికి మారుపేరు కొండా లక్ష్మణ్ బాపూజీ అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నేడు నిర్వహించిన పద్మశాలి అఖిల భారత మహాసభలో ఆయన పాల్గొని ప్రసంగించారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోశారు. జలసౌదలో తన నివాసాన్ని రాజకీయ పార్టీకి అప్పగించారు. అయినా కొండా లక్ష్మణ్ బాపూజీ మరణిస్తే.. ఆ నేతలు సంతాపం కూడా తెలపలేదని గుర్తు చేశారు. టీఆర్ఎస్ పార్టీ పెట్టినప్పుడు నీడ కల్పించిన ఆయనకే నీడ లేకుండా చేశారని తెలిపారు. బీఆర్ఎస్ కు పురుడు పోసింది కొండా లక్ష్మణ్ బాపూజీ అన్నారు. టైగర్ నరేంద్రను దృత రాష్ట్ర కౌగిలిలో ఖతం చేశారు. బతకమ్మ చీరల బకాయిలు పెట్టి పద్మశాలిలను బీఆర్ఎస్ నేతలు ఇబ్బందులు పెట్టారు. విద్యుత్ బిల్లులు, ఇతర చాలా అంశాలను తన దృష్టికి వచ్చినప్పుడు పరిష్కరిస్తూ ముందుకెళ్లానని తెలిపారు.

రైతన్నలకు ఇచ్చిన ప్రాధాన్యతతోనే నేతన్నలకు కూడా ప్రాధాన్యత ఇస్తానన్నారు. మీరు అడిగింది ఇవ్వడం నా కర్తవ్యం అన్నారు. కష్టం వచ్చినా.. నష్టం వచ్చినా ఎదుర్కొని ఇబ్బందులు పడినా తెలంగాణ రాష్ట్ర రెండో ముఖ్యమంత్రిగా వచ్చానని తెలిపారు.



## 11న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో మాజీ సీఎం కేసీఆర్ భేటీ


అక్షర విజేత, హైదరాబాద్

బీఆర్ఎస్ పార్టీ తాజాగా కీలక ప్రకటన చేసింది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో ఈ నెల 11వ తేదీ (మంగళవారం) మధ్యాహ్నం ఒంటి గంటకు బీఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపింది. పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అధ్యక్షతన, తెలంగాణ భవన్‌లో ఈ సమావేశం ఉంటుందని ప్రకటనలో పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి నాటి నుంచి కేసీఆర్ అసెంబ్లీకి హాజరుకాకపోవడం తెలంగాణ పాలిటిక్స్ లో హాట్ టాపిక్ గా మారిన విషయం తెలిసిందే.

-మిగతా 2లో

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులు వీరే





అక్షర విజేత, హైదరాబాద్

తెలంగాణలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులను ఆ పార్టీ అధిష్ఠానం ఖరారు చేసింది. నాలుగు స్థానాల్లో ఒక స్థానాన్ని సీపీఐకి కేటాయించింది. మిగిలిన మూడు స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులుగా అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, విజయశాంతి పేర్లను ఖరారు చేసినట్టు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యేల కోటా నుంచి ఐదు ఎమ్మెల్సీల ఎన్నికకు ఈ నెల 10వ తేదీలోగా నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉంది. ఎమ్మెల్యేల సంఖ్యాబలం ఆధారంగా మూడు కాంగ్రెస్‌కు, ఒకటి బీఆర్ఎస్ కు వస్తాయి. ఐదో స్థానం కోసం ఎంఐఎంతోపాటు మరికొన్ని ఓట్లు అవసరమవుతాయి.

-మిగతా 2లో



## ఎమ్మెల్సీ అభ్యర్థిగా విజయశాంతి

వివరాలు 2లో..



# అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండు

## యుద్ధ ప్రతిపాదికన ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక

**అక్షర విజేత, హైదరాబాద్:**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో మరింత వేగం పెంచాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా యుద్ధ ప్రతిపాదికన లబ్ధిదారులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు.రెండు, మూడు రోజుల్లో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఆదివారం రాత్రి మంత్రి తన నివాసంలో రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లా పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ "ఇందిరమ్మ పాలనలో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వడమే ఈ ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం. ప్రభుత్వ లక్ష్యాలకు, ఆలోచనల ప్రకారం కలెక్టర్లు పనిచేయాలి. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో కలెక్టర్లు మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలి. ఇందిరమ్మ ఇండ్ల పథకం పై కలెక్టర్లకు ఏమైనా సందేహాలు ఉంటే నేరుగా తనను సంప్రదించాలి. కాలయాపన చేయకూడదు. లబ్ధిదారుల ఎంపికలో స్థానిక శాసన సభ్యుల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకొని కలెక్టర్ లే తుది నిర్ణయం తీసుకోవాలి. ఎంపికలో నిరుపేదలకు అత్యంత ప్రాధాన్యత నివ్వాలి. నిర్మాణం పూర్తి అయిన 2 బిహెచ్కే ఇండ్లకు లబ్ధిదారులను ఎంపిక చేయాలి. అసంపూర్తిగా ఉన్న వాటిని కాంట్రాక్టర్లు పూర్తి చేయని పక్షంలో లబ్ధిదారులే పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకోవాలి. వచ్చే వేసవిని దృష్టిలో పెట్టుకొని సాగునీరు, త్రాగునీరుకు ఎలాంటి కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి. వరంగల్ జిల్లాలోని ఎయిర్ పోర్ట్, ఔటర్ రింగ్ రోడ్డు, ఇన్నర్ రింగురోడ్డుకు భూసేకరణను వేగవతం చేయాలని" మంత్రి పొంగులేటి ఆదేశించారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థిగా విజయశాంతి

**అక్షర విజేత, హైదరాబాద్:**

తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి అభ్యర్థుల పేర్లను ఏఐసీసీ ఖరారు చేసింది. అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, విజయశాంతి పేర్లను ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఏఐసీసీ ప్రకటించింది. ముఖ్యంగా విజయశాంతి పేరును ఖరారు చేయడం ఆసక్తికరంగా మారింది. సోమవారం మధ్యాహ్నం కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయనున్నారు. అలాగే ఒక సీటును సీపీఐకి ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం నిర్ణయించుకుంది.

## పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మాత్యులు దనసరి అనసూయ (సీతక్క)

**అక్షర విజేత,రాఘువపట్నం**



అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ గృహాన్ని ఇస్తామని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మాత్యులు దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. ఆదివారం మండలంలోని రాఘువపట్నం గ్రామ పంచాయితీ నందు గల ఇప్పలగడ్డ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖా మాత్యులు శ్రీమతి గౌరవ దనసరి అనసూయ సీతక్క హాజరై ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని, పేదల అభ్యున్నతే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని, అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు దక్కేలా చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భముగా సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేశాం అని, మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, భూమి ఉన్న రైతులకు రైతు భరోసా, భూమి లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా సంవత్సరానికి 12000/- రూపాయలు అందిస్తుంది అని, మహిళా సంఘాలకు ఆర్టీసీ బస్సులు అందిస్తున్నాం అని, గత పదేండ్ల బి.ఆర్.ఎస్.పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు కానీ కాంగ్రెస్ పార్టీ అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తుంది అని, అలాగే ఇందిరమ్మ ఇండ్లు కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతల వారీగా ప్రభుత్వం అందిస్తుంది అని అన్నారు. ఇప్పటికే రైతులు మరియు మహిళల అభివృద్ధియే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని, ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు దక్కేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. కోటి మంది మహిళలను కోటేశ్వరులను చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ వినూత్న పథకాలకు శ్రీకారం చుట్టింది అని అన్నారు. మహిళా సంఘంలో సభ్యత్వం తీసుకున్న ప్రతి మహిళకు 10 లక్షల ప్రమాద భీమా పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు. రాఘువపట్నం గ్రామ పంచాయితీ నందు అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చాం అని, ఇంకెవరికీ అయిన రాని యెడల వారికి కూడా ఇవ్వాలని అధికారులను కోరారు. గ్రామస్తులు అందరూ నా మీద అభిమానంతో సీతక్క కాలనీ అని పెట్టుకున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నా అని అన్నారు. పేదల అభ్యున్నతియే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కలెక్టర్ టి.ఎస్.దివాకర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, ఎంపిడిఓ జవహర్ రెడ్డి, ఎమ్మార్వో సృజన్ కుమార్, మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, ఎం.పి.ఓ. పూనెం శరత్, పంచాయితీ కార్యదర్శి సారయ్య, గ్రామ అధ్యక్షులు కంటేం సూర్యనారాయణ, కోరం రామ్మోహన్ తదితర నాయకులు మరియు గ్రామస్తులు అందరూ పాల్గొన్నారు.

**మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సీతక్క**

మండల పసర గ్రామానికి చెందిన ప్రాజెక్టునగర్ గ్రామంలో ఏ.ఎన్.ఎం.గా సేవలు అందిస్తున్న జాకినపెల్లి సురేఖ ఇటీవల అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించగా సురేఖ కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖా మాత్యులు దనసరి సీతక్క పరామర్శించి, వారికి అండగా నిలబడి ఆర్థిక సహాయాన్ని అందించారు. సురేఖ మృతి బాధాకరమని, సురేఖ అందించిన సేవలు ప్రశంసనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ మరియు జిల్లా, మండల, గ్రామ నాయకులు అందరూ పాల్గొన్నారు.

**అగ్ని ప్రమాద బాధితుల్ని పరామర్శించి ఆదుకున్న సీతక్క**

మండలంలోని పసర గ్రామంలో ఇటీవల విద్యుత్తు షార్ట్ సర్క్యూట్తో అగ్ని ప్రమాదానికి సర్వస్వం కోల్పోయిన బోళ్ల అశోక్ కుటుంబాన్ని సీతక్క పరామర్శించి ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నారు. ప్రమాదంలో సర్వసము కోల్పోయిన అశోక్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉండి ఆదుకుంటామని అన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్



**అక్షర విజేత, హైదరాబాద్:**

బీఆర్ఎస్ పార్టీ తరఫున ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ పేరు ఖరారైంది. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. రేపు ఉదయం దాసోజు శ్రవణ్ నామినేషన్ వేయనున్నారు. నామినేషన్ ప్రక్రియను దగ్గరుండి పర్యవేక్షించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఆదేశించారు..

రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటాలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అవుతున్నాయి. ఆయా స్థానాలకు ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. 10వ తేదీ వరకు దరఖాస్తుకు అవకాశం కల్పించింది. నామినేషన్ల విత్‌డ్రాకు 13 వరకు అవకాశం ఉంది. 20న ఎన్నికలు జరగనుండగా అదే రోజు ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఎమ్మెల్యేల సంఖ్యాబలం ఆధారంగా మూడు కాంగ్రెస్‌కు, ఒకటి బీఆర్ఎస్‌కు వస్తాయి. ఐదో స్థానం కోసం కాంగ్రెస్‌కు ఎంఐఎంతో పాటు మరికొన్ని ఓట్లు అవసరమవుతాయి.

ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే ముగ్గురు ఎమ్మెల్సీ అభ్యర్థుల పేర్లను ఖరారు చేసింది. విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్‌లను ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఖరారు చేసినట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. మరో ఎమ్మెల్సీ స్థానాన్ని సీపీఐకి కాంగ్రెస్ కేటాయించింది. ఆ స్థానానికి చాడ వెంకటరెడ్డి నామినేషన్ వేసే అవకాశాలున్నాయి.

## 11న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో మాజీ సీఎం కేసీఆర్ భేటీ

గత బడ్జెట్ ప్రవేశ పెట్టిన రోజు అసెంబ్లీకి హాజరైన కేసీఆర్ ఆ తర్వాత మళ్లీ హాజరుకాలేదు.

**హైదరాబాద్ కు కేసీఆర్..**

అయితే.. ఈ బడ్జెట్ సమావేశాలకు మాత్రం ఆయన హాజరుకావాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు పార్టీ నేతలకు సమాచారం ఇచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. పార్టీ శాసనసభ పక్ష సమావేశాన్ని హైదరాబాద్ లో నిర్వహించనున్నట్లు ప్రకటన రావడంతో కేసీఆర్ అసెంబ్లీకి రావడం ఖాయమైనట్లు అర్థం అవుతోంది.ఒక వేళ కేసీఆర్ బడ్జెట్ సమావేశాలకు హాజరు కాకపోతే ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ లోనే శాసనసభా పక్ష సమావేశం జరిగేదని పార్టీ నేతలు చెబుతున్నారు. బడ్జెట్ సమావేశాల్లో పాల్గొనేందుకే కేసీఆర్ హైదరాబాద్ వస్తున్నారని.. అందుకే ఇక్కడే పార్టీ ఎమ్మెల్యేల సమావేశం ఏర్పాటు చేసినట్లు వారు వివరిస్తున్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.

## బిజెపి రాష్ట్ర కౌన్సిలర్ సభ్యుడు సింగం సత్తయ్యకు సన్మానం

**మండల అధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి**



**అక్షర విజేత గజ్వేల్:**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి లో ఇటీవల బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన సీనియర్ బీజేపీ నాయకులు సింగం సత్తయ్య కు ఆదివారం మర్కూక్ మండల బీజేపీ అధ్యక్షుడు సాయిరెడ్డి రాంరెడ్డి ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా సాయిరెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గా ఎన్నికైన సింగం సత్తయ్య కు చిరు సన్మానం చేయడం జరిగిందని పార్టీకోసం కష్టపడే ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందని మర్కూక్ మండలంలో బీజేపీ బలోపేతం కోసం కృషి చేస్తామని అన్నారు.అందరితో కలిసి మెలిసి ఉంటూ బీజేపీ అభివృద్ధి కోసం పాటుపడుతున్న సింగం సత్తయ్య రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు స్వీకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు మహేష్ గౌడ్, బీజేపీ మాజీ అధ్యక్షుడు రమేష్, అశోక్,ఉప్పరి నరేష్,తాండా స్వామి, పాతూర్ కుమార్ బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానానికి ఆర్థిక సహాయం అందజేసిన బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే, అసెంబ్లీ ఇంచార్జ్ పెద్దింటి నవీన్ కుమార్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

వికారాబాద్ మండల పరిధిలోని గొట్టిముక్కుల గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ సందర్భంగా అన్నదాన కార్యక్రమానికి బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే, వికారాబాద్ అసెంబ్లీ ఇంచార్జ్ పెద్దింటి నవీన్ కుమార్ పదివేల రూపాయలను అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ అనంతయ్యకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి కంటెస్టెంట్ ఎమ్మెల్యే, వికారాబాద్ అసెంబ్లీ ఇంచార్జ్ పెద్దింటి నవీన్ కుమార్ మాట్లాడుతూ, పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా అన్నదాన కార్యక్రమానికి తమ వంతు సహాయం అందించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో గొట్టిముక్కుల గ్రామ ప్రజల అవసరం నిమిత్తం నా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు.

## చేనేత కార్మికులకు గుడ్ న్యూస్..



**అక్షర విజేత, హైదరాబాద్:**

తెలంగాణలో చేనేత కార్మికుల రుణమాఫీ పథకానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. చేనేత కార్మికులకు రూ.33 కోట్ల రుణమాఫీకి ప్రాథమిక అనుమతులు మంజూరు అయ్యాయి. ఈ పథకం ద్వారా చేనేత కార్మికులకు రూ. లక్ష వరకు ఉన్న రుణాలను ప్రభుత్వం మాఫీ చేయనుంది. 2017 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31 వరకు ఉన్న రుణ బకాయిలను మాఫీ చేయనున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులు వీరే

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారు ఓట్లు వేస్తే కాంగ్రెస్‌కు నాలుగో సీటు లభించే అవకాశమున్నా, సుప్రీంకోర్టులో కేసు నేపథ్యంలో ఈ ఎమ్మెల్యేలు ఎలాంటి వైఖరి తీసుకుంటారన్నది చూడాల్సి ఉంది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు తమకు ఎమ్మెల్సీ స్థానం ఇవ్వాలని సీపీఐ కోరింది. సీపీఐ అగ్ర నాయకత్వం కూడా కాంగ్రెస్ ముఖ్య నాయకులతో మంతనాలు చేశారు. దీంతో ఆ పార్టీకి ఒక స్థానం కేటాయించారు. అభ్యర్థి ఎంపికపై ఇప్పటికే సీపీఐ రాష్ట్ర కార్యవర్గం చర్చిస్తోంది. ఆ పార్టీ తరఫున ఎమ్మెల్సీ ఆశావహుల్లో నెల్లికంటి సత్యం యాదవ్, చాడ వెంకటరెడ్డి ఉన్నారు. ఆదివారం రాత్రిలోపు సీపీఐ అభ్యర్థిని ప్రకటించే అవకాశముంది.

## శ్రీ సీతారామచంద్రస్వామిఆలయ కళ్యాణ మండప నిర్మాణానికి భూమి పూజ

**అక్షర విజేత,రాయికల్ :**



రాయికల్ మండలంలో రామాజీపేట గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ఆవరణలో కళ్యాణమండపం నిర్మాణం కొరకు ఆదివారం శాస్త్రోక్తంగా భూమిపూజ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చేశారు. ఈ కళ్యాణమండపం స్వామి వారి కళ్యాణ మహోత్సవం, బ్రహ్మోత్సవ ,వార్షికోత్సవ శుభథితులలో నిర్వహించబడే దైవకార్యక్రమాల కోసం వినియోగిస్తామని,భక్తులు,గ్రామప్రజలు ఆలయ ఆవరణలో చేసే శుభకార్యాల నిమిత్తమై ఆలయకమిటీ ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణమంటప నిర్మాణాన్ని "శ్రీరామ జయరామ జయ జయ రామ"నామ సంకల్ప బలం, దాతల సహాయ సహకారాలతో చేపట్టామని ఆలయ కమిటీ అధ్యక్షులు కోలరాజు తెలిపారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి చల్ల రాజేందర్ ,ఉపాధ్యక్షులు బోయిన నరేందర్, కోశాధికారి ఐలేని గంగారెడ్డి , అర్చకులు మధు శర్మ, కట్ట శ్రీనివాస్, కార్యవర్గ సభ్యుల రామాపతిరావు ,సలహాదారులు మోహన్, మోహన్ రెడ్డి రాజేశ్వరావు గ్రామ నాయకులు భీమారెడ్డి, మల్లారెడ్డి, యూత్ సభ్యులు భగత్, కమలాకర్, రవి కిరణ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎనికె పల్లి గ్రామ మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



అక్షర విజేత మోమిన్ పేట్

మోమిన్ పెట్ మండల్ ఎంకేపల్లి గ్రామం మాజీ సర్పంచ్ కిందింటి చంద్రయ్య గారి దశదినకర్మ కు వచ్చి వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యం చెబుతూ కుటుంబాన్ని అన్ని విధానం ఆదుకుంటానని కాంగ్రెస్ పార్టీ తరఫున హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పై మహేందర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ డి నర్సింలు మోమిన్ పేట్ కాంగ్రెస్ నాయకులు సుభాష్ గౌడ్ కే సురేందర్ మోమిన్ పేట్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుభాష్ ఎంకేపల్లీ మాజీ ఉప సర్పంచ్ బి ఎల్లయ్య కె దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం 2వ మహాసభను విజయవంతం చేయండి

జిల్లా అధ్యక్షుడు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి , కార్యదర్శి ప్రవీణ్ కుమార్

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి



టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా 2వ మహాసభను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి , కార్యదర్శి ప్రవీణ్ కుమార్ లు పిలుపునిచ్చారు. ఈ నెల 11 మంగళవారం శంకర్ పల్లి మండల పరిధిలోని పొద్దటూరు శివారులోని ప్రగతి రిసార్ట్స్ లో నిర్వహిస్తున్న జిల్లా 2వ మహాసభకు మీడియా అకాడమీ చైర్మన్, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడు కె శ్రీనివాస్ రెడ్డి ,మాజీ చైర్మన్ దేవులపల్లి అమర్, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ కార్యదర్శి నరేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు మాజీద్ , సత్యనారాయణ, నగునూరి శేఖర్, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు విరాహత్ అలీ కార్యదర్శి రాం నారాయణ లతో పాటు పలువురు జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని వారు తెలిపారు. జిల్లాలోని జర్నలిస్టులు అందరూ మహాసభకు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఇటీవల నిర్వహించిన సభ్యత్వ నమోదుకు విశేష స్పందన వచ్చిందని పేర్కొన్నారు. జిల్లాలో 25 సంవత్సరాలకు పైగా విశేష సేవలందిస్తున్న సీనియర్ జర్నలిస్టులకు ఈ మహాసభల సందర్భంగా సన్మానిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి జర్నలిస్టులు హాజరు కావాలని వారు కోరారు.

## నిరుపేదయువతి వివాహానికి చేయూత



అక్షర విజేత, రాయికల్:

రాయికల్ పట్టణంలో ని నిరుపేద కుటుంబానికి చెందిన బోగ లావణ్య - కీ శే లింగమూర్తి ల కుమార్తె వివాహానికి పద్మ శాలి సేవా సంఘ మరియు యువజన సంఘ నాయకులు 10,000/- రూ: ల. ఆర్థికసహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు తాటిపాముల విశ్వనాథం, యువజన సంఘం అధ్యక్షుడుసామల్ల సతీష్ ,ప్రధాన కార్యదర్శులు మామిడాల లక్ష్మి నారాయణ, ఆడెపు రాజీవ్, సత్యనారాయణ, సిరిపురం రఘు, ఎలిగేటి సతీష్, సింగని సతీష్ కోశాధికారులు సిలివేరి నర్సయ్య, బొమ్మకంటి నవీన్ సంయుక్త కార్యదర్శులు అనుమల్ల చంద్ర తేజ, గంట్యాల ప్రవీణ్, అష్టమ వాడ పెద్దలు, పోపా సభ్యులు, గౌరవ సలహాదరులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కోనాపూర్ పాఠశాలలో ఏ ఐ పాఠాలు

అక్షర విజేత, మోర్తాడ్

కమ్మరపల్లి మండలం లోని మారు మూల గ్రామమైన కోనాపూర్ లోని ప్రాథమిక పాఠశాల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ భోదన కు ఎంపికైందని మండల విద్యాధికారి నేర ఆంధ్రయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎఫ్ ఎల్ ఎన్ ద్వారా తెలుగు, ఆంగ్ల, గణిత పాఠాలను విద్యార్థులు కంప్యూటర్ల ద్వారా నేర్చుకునే అవకాశం ఏర్పడిందని అన్నారు. తక్కువ సమయంలోనే విద్యార్థులకు నాణ్యతతో కూడిన ఇంటరాక్టివ్ పాఠాలు నేర్చుకునేందుకు ఈ సౌకర్యం ఉపయోగ పడుతుందని తెలిపారు. కోనా పూర్ పాఠశాల ఏ ఐ పాఠాల భోదనకు ఎంపిక కావడం సంతోషకరమైన విషయమని ప్రభుత్వ పాఠశాలలో అందుతున్న అనేక రకాల సౌకర్యాలు వినియోగించుకోవడం ద్వారా ఉత్తమ విద్య ను పొందవచ్చని, ఈ అవకాశాన్ని కోనాపూర్ తో పాటు చుట్టు ప్రక్కల వారు ఉపయోగించు కోవాలని ఆయన కోరారు. కోనాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి హెచ్ రాంప్రసాద్ కూడా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అన్ని రకాలుగా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మా పాఠశాలలోని కంప్యూటర్ ల ద్వారా విద్య అందించగలమని తెలిపారు.

# చెల్పూర్‌లో మీసేవ కేంద్రం ప్రారంభం కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

భూపాల్ పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



అక్షర విజేత, గణపురం:

గణపురం మండలం మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం మండలంలోని చెల్పూర్ గ్రామంలో మీసేవ కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 64 మంది కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్దిదారులకు రూ. 64,7,424 విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్ని వర్గాలకు కాంగ్రెస్ పార్టీ సమన్యాయం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ పిఎసిఎస్ చైర్మన్ గండ్ర సత్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీపీ కావటి రజిత రవిందర్ తదితరులు పాల్గొన్నారు.



## రామకోటి రామరాజు చేపట్టిన కోటి తలంబ్రాల దీక్ష అమోఘం



ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి
కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొన్న ఎమ్మెల్సీ దంపతులు



అక్షర విజేత గజ్వేల్:

భద్రాచల సీతారాముల కళ్యానానికి అందించే కోటి తలంబ్రాల దీక్షలో ఆదివారం నాడు ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి దంపతులు పాల్గొని రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను వలిచారు. అనంతరం శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజుకి అందజేసి రామభక్తిని చాటుకున్నారు. అనంతరం ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ మా చేతులతో ఓలిచిన ఈ గోటి తలంబ్రాలు భద్రాచల కల్యానానికి వెళ్లడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి పుణ్య కార్యక్రమంలో మమ్మల్ని కూడా బాగా స్వాములను చేసిన రామకోటి రామరాజు కృషి, పట్టుదల అమోగం అన్నారు. గ్రామ, గ్రామాన లక్షల మంది భక్తులచే ఓలిపించి 250కిలోల తలంబ్రాలు భద్రాచలం అందించడం

## ఇండస్ట్రియల్ కాలుష్యాన్ని నివారించాలని బాచుపల్లిలో భారీ ర్యాలీ



అక్షర విజేత, దుండిగల్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి, నిజాంపేట, ప్రగతి నగర్ పరిసర ప్రాంతాల ప్రజలకు ఇండస్ట్రియల్ కాలుష్యం నుంచి విముక్తి కల్పించాలంటూ పలువురు నినదించారు. గత కొంతకాలంగా బాచుపల్లి, నిజాంపేట, ప్రగతి నగర్ ప్రజలు వాయు కాలుష్యాన్ని నివారించాలంటూ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (పీసీబీ) అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన స్పందన లేకపోవడంతో ఆదివారం బాచుపల్లిలో ఇండస్ట్రియల్ కాలుష్యానికి వ్యతిరేకంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండస్ట్రియల్ కాలుష్యానికి, పీసీబీ అధికారుల నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, ఫ్ల కార్డులు చేతబూని నినదిస్తూ కావ్య ఏవెన్యూ కమ్యూనిటీ హాల్ నుండి మల్లంపేట రోడ్‌లోని సిల్వర్ ఓక్స్ పాఠశాల మీదుగా బాచుపల్లి చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఇండస్ట్రియల్ కాలుష్యం కారణంగా బాచుపల్లి పరిసర ప్రాంతాల ప్రజలు స్వచ్ఛమైన గాలి పీల్చడం కష్టతరంగా మారుతుందన్నారు. విషవాయువుల విడుదలతో రాత్రిపూట బయటకు వస్తే ముక్కుపుటాలు అదురుతున్నాయని పేర్కొన్నారు. బాచుపల్లి పరిసర ప్రాంతాల్లోని ఐడీఏ బొల్లారం, కాజిపల్లి, బొంతపల్లి, జిన్నారం తదితర ప్రాంతాల్లోనీ కొన్ని పరిశ్రమలు విచ్చలవిడిగా రాత్రి పొద్దుపోయిన తర్వాత, తెల్లవారి జామున హానీకారకమైన విషవాయువులను గాలిలోకి విడుదల చేస్తుండడంతో తమ ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని ఆరోపించారు. ఈ విషయమై పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులకు ఎన్ని మార్లు ఫిర్యాదు చేసిన స్పందించడం లేదన్నారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న పరిశ్రమలను మూసివేసేదాకా పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా పీసీబీ డౌన్.. డౌన్.. పీసీబీ జాగో పొల్యూషన్ బాగో, పీసీబీ అధికారులు మొద్దు నిద్ర వీడాలి, ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించాలి, వి వాంట్ జస్టిస్, స్వచ్ఛమైన గాలి మా జన్మ హక్కు, పీసీబీ నిర్లక్ష్య వైఖరి నశించాలి, కాలుష్యం వెదజల్లుతున్న ఫ్యాక్టరీలను మూసివేయాలి అంటూ నినాదాలు చేశారు. ర్యాలీలో బాచుపల్లి, నిజాంపేట్ ప్రగతి నగర్ కు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా విమాన గోపుర సుదర్శన ప్రతిష్ట

- మహా కుంభాభిషేకం,పూర్ణాహుతి కార్యక్రమం
- కన్నుల పండుగగా శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం
- అన్న ప్రసాద దాతలు మురికి అరుణ శ్యాంసుందర్ రావు దంపతులు కుటుంబ సభ్యులు







**అక్షర విజేత గజ్వేల్:**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవములు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.మూడవ రోజు ఆదివారం సుదర్శన చక్ర ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా ఉదయం 9 గంటల 36 నిమిషాలకు పునర్వసు నక్షత్రయుక్త మేష లగ్న సుముహూర్తమైన విమాన గోపుర సుదర్శన ప్రతిష్ట అంగరంగ వైభవంగా వేద పండితులచే వేదమంత్రాల మధ్య అట్టహాసంగా జరిగింది.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీరామ్ జై రామ్ జై జై రామ్ అంటూ నినాదాలతో పాములపర్తిలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.అనంతరం పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు.అనంతరం శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం వేద పండితులు తిగుళ్ల సనాతన సారధి మంత్రోచ్ఛనులతో ఆలయ వ్యవస్థాపకులు హనుమంతరావు గీత దంపతులు అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు.అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం అన్న ప్రసాద దాతలు మురికి అరుణ శ్యాంసుందర్ రావు దంపతులు కుటుంబ సభ్యులు నిర్వహించారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిలుగా మాజీ ఎఫ్ డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి,బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సింగం సత్తయ్య పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు దేశాయి రాజశేఖర శర్మ,కార్తీక్ శర్మ,బిజెపి మండల అధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి,మండల ఉపాధ్యక్షుడు తాడూరి మహేష్ గౌడ్,చకిలం పుండరీకం,బెల్దే కృష్ణమూర్తి,బేతి వెంకటరెడ్డి,బేతి నరేందర్ రెడ్డి,బేతి కిష్టారెడ్డి,అర్థం లక్ష్మణ్,యాంసాని శ్రీనివాస్,తలకొక్కుల రాములు,గచ్చుబాయి సాధుల్ల గౌడ్,వెంకటేష్ గౌడ్,బెల్దె అశోక్,బెల్దె వెంకటేష్,బచ్చు ఆంజనేయులు,క్రాంతి కుమార్,ఉప్పరి నర్సింగరావు,ఎడెల్లి మల్లేశం,కిష్టగౌడ్,తలకొక్కుల ప్రభాకర్,దుర్గాప్రసాద్ గౌడ్,జుట్టు సుధాకర్,బేతి భాను ప్రకాష్ రెడ్డి,జర్నలిస్ట్ ముమ్మడి దొడ్డచారి,సోమ వెంకటేశం,రవి,శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ భక్త బృందం,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తా

## చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**అక్షర విజేత చొప్పదండి**

చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం కురిక్యాలలో ఆర్టీసీ బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఈ సందర్భంగా మాట్లాడుతూచొప్పదండి నియోజకవర్గం లోని ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నాను.

అని అన్నారు కరీంనగర్ డిపో నుండి గంగాధర మండలం కురిక్యాల మీదుగా గర్శకుర్తి, బోయినపల్లి మండలం మర్లపేట, బోయినపల్లి నుండి వేములవాడ వరకు గతంలో ఆర్టీసీ బస్సును నడిపించిన అధికారులు ఆ తర్వాత నిలిపివేశారు.

ఆర్టీసీ బస్సును నిలిపివేయడంతో ప్రముఖ శైవ క్షేత్రం వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి వెళ్లడానికి గంగాధర మండల ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు.

అంతేకాకుండా మినీ సిరిసిల్ల గా పేరు పొందిన గర్శకుర్తి గ్రామంలోని నేత కార్మికులు వ్యాపార వాణిజ్య లావాదేవీల కోసం సిరిసిల్ల పట్టణానికి వెళ్లడానికి ఇబ్బంది పడ్డారు.

ఆర్టీసీ బస్సును పున: ప్రారంభిస్తే సిరిసిల్ల తో వ్యాపార వాణిజ్య అవసరాల కోసం వెళ్లడానికి, వేములవాడ రాజరాజేశ్వర స్వామి దర్శించుకోవడానికి సులభంగా వెళ్లడానికి అవకాశం ఉంటుంది.

అంతేకాకుండా కరీంనగర్ పట్టణానికి వెళ్లడం కూడా సులభతరం అవుతుంది.

మహిళా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించింది.

ఆర్టీసీ బస్సును ప్రారంభించడంతో గంగాధర, బోయినపల్లి మండలాల్లోని మహిళలు ఉచితంగా బస్సు ప్రయాణం చేయడానికి అవకాశం ఏర్పడుతుంది.

ఆయా గ్రామాల ప్రజలు ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలి. ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్,దుబ్బాసి బుచ్చయ్య, బుర్గు గంగయ్య, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, కరుణాకర్, భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, రోమల రమేష్, కర్ర బాపు రెడ్డి, కొల ప్రభాకర్, అలవాల నాగలక్ష్మి తిరుపతి ,రేండ్ల శ్రీనివాస్, దోమకొండ మహేష్, గంగాధర ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.




# అంబేద్కర్ విగ్రహం పై చెప్పుల దండ వేసినదుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో పిర్యాదు.



**అక్షర విజేత,చొప్పదండి:**

చొప్పదండి మాల మహానాడు మండల అధ్యక్షుడు చంద్రయ్య కునమల్ల

ఆదివారం చొప్పదండి మండలంలో మాల మహానాడు బీఎస్పీ ఆధ్వర్యంలో చొప్పదండి పోలీస్ స్టేషన్ లో గురువారం రాత్రి జగిత్యాల జిల్లాలోని సారంగపూర్ మండలం నాగునూర్ గ్రామంలో దుండగులు ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా. బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం పైన చెప్పుల దండ వేసి అవమానపరచడం చాలా దారుణమని, వారి పై కఠిన చర్యలు తీసుకోవాలనీ చొప్పదండి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. ఇలాంటి సంఘటనలు యావత్ భారతదేశంకు దిగ్భ్రాంతి చెందే అంశం. నిందితుల ఎంతటి వారైనా వెనక ఎంత పెద్ద వ్యక్తులు ఉన్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి వారి పైన దేశద్రోహం కేసు నమోదు చేయాలని ఎస్సై ని కోరారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మాల మహానాడు మండల అధ్యక్షులు కునమల్ల చంద్రయ్య,బీఎస్పీ చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జి పిట్ట మనోహర్,పిట్టల ఉదయ్ ,పిట్ట నవీన్,కాటం శంకర్,కుక్కల రామయ్య,కాయిత లచయ్య, పిట్ట నర్సయ్య,తమ్మడి సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు



**అక్షర విజేత గణపురం:**

నూతన వధూవరులను బిఆర్ ఎస్ నాయకులు ములుగు డి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన గణపురం మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్ కుమారుని వివాహ వేడుకకు హాజరై నూతన వధువరులైన రాజేశ్వర్ గౌడ్ రచనలను, పరకాల లలిత కన్వెన్షన్ హాల్ జరిగిన పరకాల సన్నీ గౌడ్ సోదరి వివాహ వేడుకకు హాజరై నూతన వధువరులైన శ్రీనిక – అఖిల్ లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, మండల అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి, పిఏసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రా రెడ్డి, నాయకులు ఐలోని రాంచంద్రారెడ్డి,మంద అశోక్ రెడ్డి, గాజర్ల చింటూ గౌడ్, మార్క సాయి గౌడ్,అభి గౌడ్, హాఫీజ్ తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానించిన దుండగులను వెంటనే శిక్షించాలని డిమాండ్





**అక్షర విజేత,రాయికల్:**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాయికల్ శాఖ, మూటపల్లి గ్రామ అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘ నాయకులు గుర్రం రత్నాకర్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం నాగునూరు గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత సంఘసంస్కర్త భారతరత్న డా :బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసి అవమానించారు. యావత్ దళిత జాతి మనోభావాలను మానసికంగా దెబ్బతీసిన దుండగులను పట్టుకొని చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ నాయకులు చెలిమెలమల్లేశం, బన్న సంజీవ్, మూటపల్లిగ్రామ మాజీ సర్పంచ్ బెక్కం తిరుపతి, అలుపట్ల లక్ష్మణ్, ఆకురాజేందర్, మహమ్మద్ ఇంతియాజ్, లింగంపల్లి రాజేష్,బోడ, నాగరాజు, చిన్న నరసయ్య, శేఖర్, రమేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కనుమరుగవుతున్న పల్లెటూరి లోగిళ్లు

## "మాయమవుతున్న పల్లెటూరి సహజత్వం..మసకబారుతున్న మనుషుల మధ్య బంధుత్వం"







ఎప్పటికీ తరగని ప్రకృతి అందాలు.. ఎన్నటికి చెక్కుచెదరని బంధాలు.. ఆప్యాయతానురాగాలు పల్లెల సొంతం,

ఎన్నేళ్ళు గడిచినా పల్లెతో మనకున్న బంధం చెదిరిపోనిది, పక్కింటి వాళ్ళ మాటలు, పొరుగింటి వారి పలకరింపులు, ఆప్యాయతలు, బంధాలు ,బంధుత్వాలు పల్లెల్లో కాక ఇంకెక్కడ ఉంటాయి.. ఏవైనా పండుగలు పబ్బాలు వచ్చినా బంధువులతో కలిసి ఉండడం పల్లెల సంప్రదాయం. పట్టణాలతో పోల్చితే చాలా వ్యత్యాసం ఉంటుంది. పట్టణాల్లో జీవించే వారి జీవన విధానంలో చాలా మార్పులు చోటు చేసుకుంటాయి, అగ్గి పెట్టేలాంటి ఇల్లులు , గజి బిజి జీవితాలు,ఎవరితోనూ కలుపుగోలుగా ఉండక పోవడం,ఎవరి పని వారికి అన్నట్లుగా సాగుతుంది. పట్టణాల్లో ఎప్పుడూ కూడా ఒత్తిడి ,భయంతో వారి జీవన విధానం ఉంటుంది, మాట్లాడుకోవడానికి కనీసం ఒకరైనా ఉండని స్థితి, ఆప్యాయతలు, పలకరింపులు కూడా కనబడవు. అదే పల్లెల విషయానికొస్తే ఉదయం లేచిన దగ్గర నుంచి సాయం త్రం పొద్దుపోయేవరకు కూడా పొరుగు వారితోనే కాలం గడిచిపోతుంది,పల్లెముచ్చట్లు మురిపిస్తాయి,

అలాగే మైమరపిస్తాయి కూడా, తెల్లారనినుంచి మనుషుల పలకరింపులు , ప్రకృతి గుబాళింపు లతో పల్లె వాతావరణం వుంటుంది,ఏదైనా విషయం గురించి చర్చించడానికి రచ్చబండలు చుట్టూ ఎత్తయిన కొండలు, వాగులు, వంకలు, చుట్టూ అలుముకున్న పచ్చనివృక్షాలు, వాటికి ఉన్న పిచ్చుకగూళ్ళు ఎంత అనుకున్నా తక్కువే , పట్టణాలు అన్ని పల్లెల నుంచి పుట్టుకొచ్చినవే అనే నానుడి కూడా ఉంది. ఎప్పటికీ కనుమరుగు కాని అందం పల్లెల సొంతం,ఈ పల్లెల్లో నివసించే వారి ఆయుష్షు కూడా పెరుగుతుందని భావిస్తారు. అయితే మనం ఆలోచించాల్సిన విషయం ఒకటుంది అదేంటంటే రాను రాను పల్లెలు వాటి సహజత్వాన్ని కోల్పోతున్నాయి దానికి కారణం మనుషుల ఆలోచనా విధానాలు, పెరుతున్న సాంకేతికత, పారిశ్రామికరణ, పర్యావరణ కాలుష్యము, అవసరాలు, నిరుద్యోగం ఇలా చాలా ఉన్నాయి, కానీ వాటి పర్యావసానాలు చాలా ప్రమాదకరంగా మారి పల్లె వాతావరణాన్ని మనుషుల మధ్య బంధాలను దెబ్బతిస్తున్నాయి.

పల్లెటూళ్ళు భారతదేశానికి గుండెకాయ లాంటివి, పల్లెటూళ్ళలోనే అచ్చమైన, స్వచ్చమైన భారతీయ సంస్కృతి ప్రతి బింబిస్తుంది. మనిషి ఎంత అభివృద్ధిని సాధించినా బాల్యంలోని గుర్తులన్నీ అతని మనసులో పదిలంగా ఉంటాయి. అందుకే కేరింతలతో భూమిమీద పడినప్పుడే పుట్టి పెరిగిన ఊరితో అతనికి సంబంధం ఏర్పడుతుంది. కొనవూపిరి పోయేవరకు ఊరితో ఆ అనుబంధం కొనసాగుతూనే వుంటుంది. అమ్మఒడి, చదువుకున్న బడి, ఊరిలోని గుడి అన్నీ అతని జీవితంలో కలకాలం మంచి మధుర స్మృతులుగా మిగిలిపోతాయి. అవకాశాలు లేక అవసరాల కోసం మనిషి ఎంత దూరం వెళ్ళినా మనసెప్పుడూ అమ్మవైపు, ఊరివైపు లాగుతూనే ఉంటుంది. స్వచ్ఛమైన ఊరిగాలి పీల్చాలని, కమ్మనైన అమ్మ ప్రేమ పొందాలనీ, బాల్యమిత్రులను కలుసుకోవాలని మనసుపడే ఆరాటాన్ని చెప్పడానికి మాటలు చాలవు,బతుకుతెరువు కోసం, విద్యార్జన కోసం వున్న ఊరు వదిలి ఎంతోమంది పట్టణాలకు వలసవచ్చి స్థిరపడ్డారు. వివిధ సందర్భాలలో పట్టణ పరిస్థితుల్లో ఇమడలేక ఉన్న ఊరుకు తిరిగి వెళ్లలేక నలిగిపోతుంటారు. కన్నతల్లి లాంటి ఉన్న ఊరు జ్ఞాపకాలను మర్చిపోలేక మళ్ళీ ఆ అనుభూతులను, అనుబంధాలనుతిరిగిపొందాలని తపించిపోతుండటం సహజం. ఒకప్పుడు పచ్చదనానికి ప్రకృతికి నిలయాలుగా ఆత్మీయానుబంధాలకు ప్రతీకలుగా ఉన్న పల్లెటూళ్ళు రాను రాను వాటి సహజత్వాన్ని కోల్పోతున్నాయి.

### వ్యవసాయం:

వ్యవసాయం పల్లెల ప్రధానవృత్తి. రైతు దేశానికి వెన్నెముక. ఏడాది పొడవునా ఏదో ఒక రకమైన వ్యవసాయ పనులతో తీరికలేకుండా ఉంటారు. ఎద్దులకు కట్టిన చిరుగంటలు గణగణ మోగు తుండగా బళ్ళను తోలుకుంటూ పొద్దు పొడవకముందే పొలాలకు వెళ్లే వ్యవసాయదారులు మన పల్లెలకు నిజమైన అలంకారాలు. అందుకే మట్టిని నమ్ముకున్న ప్రతీ వ్యవసాయదారుడి బ్రతుకు మట్టి తోనే ముడిపడి ఉంటుంది.

వ్యవసాయం రైతుకు ఊపిరి,రోజంతా వ్యవసాయం చేస్తూ గడపడంలోనే రైతులు తమ ఆనందాన్ని వెతుక్కుంటారు. ఎత్తుపల్లాల భూమిని చదునుచేసి సోమరితనం లేకుండా సాగుచేయడం అంతే భూమితో కష్టం సుఖం చెప్పుకున్నట్లుంటుంది అనడం రైతుకూ భూమికీ ఉన్న అవినాభావ సంబంధాన్ని తెలియజేస్తుంది. తరతరాలుగా అన్నిబంధాలూ, అనుబంధాలూ రైతులకు మట్టితోనే. కాబట్టే వ్యవసాయం పల్లెల రైతులకు ప్రధానమైన వృత్తి మాత్రమే కాకుండా వాళ్ళ జీవనంలో అంతర్భాగంగా కలిసిపోయింది.

### బాల్య స్మృతులు:

ఊరినీ, ఊరిలోనీ పరిసరాలనూ, కలిసి తిరిగిన వ్యక్తులనూ, స్నేహితులను, సన్నిహితులను, గుడినీ, బడినీ ఇలా ఊరిలోని అణువణువుతో వున్న అనుబంధాన్ని, అవి మిగిల్చిన అనుభూతుల్ని ఏ ఒక్కరూ మర్చిపోలేరు.

### 'ఊరంటే అమ్మచెంగుతో , ముఖం తుడుచుకున్నంత ఊరట'

'ఊరంటే అమ్మ చేతి గోరు ముద్ద'
ఊరంటే నాన్నచేయి పట్టుకుని
అందరివైపు ధీమాగా చూస్తూ
ముందుకు నడిచిపోవడం

కడిగిన ముత్యంలా, కల్పవృక్షంలా మన అవసరాలన్నీ తీరుస్తూ ముందుకు నడిపించే ఊరి అనుబంధాలకు అపురూపమైన కానుక అమ్మ. అమ్మచెంగు, నాన్న చెయ్యి అన్నీ వ్యక్తి ఎంత ఎదిగినా ముందుకు నడిపిస్తూనే ఉంటాయి. అమాయకత్వం కలబోసిన కొంటెతనం వ్యక్తిత్వానికి బాటలు వేస్తుంది.

పల్లెప్రజల జీవితం ప్రకృతితో ఎంతగా ముడివేసుకుని ఉంటుందో , సెలయేళ్లు, పిల్లగాలులు, వెన్నెల, ఊరికే కొత్త శోభను చేకూర్చే కోయిల పాట, ఆకు చాటు పువ్వు ఇవన్నీ కలిసి ఊరి ప్రకృతి శోభను మరింత ఇనుమడింపజేస్తున్నాయి. పల్లెప్రజల ఆలోచనలు, ఊహలు అన్నీ ప్రకృతితో ముడిపడి వుంటాయి

వ్యక్తి జీవితంలో బ్యాల్యం ఒక మధురస్మృతి. వ్యక్తిగా ఎంత ఎదిగినా బాల్యస్మృతులు విడిచిపెట్టవు. చిన్ననాటి ఆటలు, పాటలు, గోరుముద్దల్లా కనిపించే అమ్మ అనురాగం, చిన్నతనంలో చెయ్యి పట్టుకుని నడిపించే నాన్న నిగ్రహం కళ్ళముందు కదులుతాయి.

### అమ్మ తినిపించే గోరుముద్దలు , ఆకాశంలో చందమామ

మామిడితోటలో ఈతకొట్టే బావులు.

ఆకాశం ఉరిమినా, మెరుపులు మెరిసినా బాల్యం ఆనందంతో కేరింతలు కొడుతుంది. ఎండాకాలంలో ఆకల్ని కూడా మర్చిపోయి మామిడి తోటల్లో తిరిగిన బాల్యం మధురానుభూతికి లోనుచేస్తుంది.

బాల్యంలోని చిలిపితనానికి చిన్నతనంలో చేసే అల్లరులకి హద్దులుండవు. వాన వస్తుంటే బడి ఎగ్గొట్టి కాగితాలతో పడవలు చేసి అవి ఆ నీటిలో తేలుతుంటే చిన్నపిల్లల ఆనందానికి అంతే ఉండదు. బడికి సెలవు వస్తే వారికి పండుగ వచ్చినంత సంతోషం. గడ్డివాములు ఎక్కుతూ దిగుతూ అలుపు వచ్చినపుడు సినిమా కబుర్లు చెప్పుకుంటూ గడిపే ఆ రోజులు ప్రతీ వ్యక్తి జీవితంలో తిరిగిరాని జ్ఞాపకాలుగా నిల్చిపోతాయి.

### సహజీవనం -ఆప్యాయతలు

పల్లెటూళ్ళు సహజీవనానికి అనురాగ ఆప్యాయతలకు చిహ్నాలు. సంప్రదాయంతో పాటు సంస్కృతిని కూడా పల్లెజీవనం అలవాటు చేస్తుంది. ఒకతరం నుండి ఇంకొక తరానికి సామాజిక వారసత్వాన్ని అందించడంలో పల్లెటూళ్ళు పోషించే పాత్ర మరువలేనిది. అందుకే పల్లెటూరి మనుషుల మధ్య బంధాలు ఈర్ష్యాద్వేషాలకతీతంగా అన్యాయాక్రమాలకు దూరంగా అన్యోన్యతను పెనవేసుకుని ఉండేది .

సహజీవనం అనేది పల్లెల్లో కనిపించే ముఖ్యాంశం. ఈర్ష్యలు, ద్వేషాలు, అన్యాయాలు, అక్రమాలన్నింటికీ దూరంగా కలిసివుంటే కలదు సుఖం అనేదానికి ప్రతిబింబంగా పల్లెటూళ్ళు లరారుతుండేవి. సాదాసీదాగా కనిపించే పల్లెలు సహజ సౌందర్యంతో ప్రకాశిస్తాయి. ఇతరుల కష్టాలలో సుఖాలలోాలుపంచుకోవడం పల్లెజనుల ప్రత్యేకత. కొత్తాపాతా, చిన్నాపెద్దా అనే తేడాలేకుండా కలుపుగోలుతనంగా ఉండడం పల్లెప్రజల స్వచ్ఛమైన నైజం. ఎంత తెలియని మనిషి ఊళ్ళోకి వచ్చిన తాగడానికి నీళ్ళిచ్చి కుశలమడిగే ఆనాటి సంబంధాలన్నీ మనిషి చెట్టుకు అల్లుకున్న మమకార తీగలుగా వుండేది. అచ్చమైన పల్లెలు స్వచ్ఛమైన మనుషులు, మమతాను రాగాలకు ప్రతీకలుగా వుండేవి.

### ఆటపాటలు:

చిన్నతనంలో పల్లెటూళ్లలో మనకు కనిపించే దృశ్యం, తరతరాల నుండి వారసత్వంగా వస్తున్న సంపద ఆటలు. ఆటలు శారీరక ధారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కూడా కలిగిస్తాయి. ఈ ఆటలు కూడా పండుగల వలె సంస్కృతీ సంప్రదాయాలను ఆచారవ్యవహారాలను ప్రతిబింబిస్తాయి. భారతదేశం ఆటపాటలకు పుట్టినిల్లు.

పల్లెల్లో పెరిగే పిల్లలు నిత్యం ప్రకృతితో ఆడుకుంటూనే ఉంటారు. చెట్టూపుట్టా గట్టూ కాలువా అన్నీ వాళ్ళ ఆటలకు స్థలాలే. తీరొక్కా ఆటపాటలా మధ్య తీర్చిదిద్దితివి నన్ను అని చెప్పడం పల్లెటూళ్లలో పిల్లలు ఆటలకు ఎంత సన్నిహితంగా ఉన్నారో, ఉగ్గుపాలతోనే ఇటువంటి వాటిపట్ల ఎంత మక్కువ కలిగి ఉంటారో , బాల్యాన్ని భవిష్యత్తులో కూడా మనముందుంచేవి ఆటలు. ఎండా, వానా, వెన్నెల ఏవైనా చిన్నపిల్లలకు సమానమే. ఎండను సైతం లెక్కచేయకుండా పొలాలలో బిళ్లంగోడు ఆడడం, చెడుగుడు, చిర్రగొనే, గోలీలాటలు మొదలగునవన్నీ వారికి ఉత్సాహంతో పాటు చురుకుదనాన్ని, తెలివితేటలను కూడా ఇస్తాయని చెప్పడం అతిశయోక్తి కాదు.

### పండుగలు - జాతరలు:

ఆటపాటల తర్వాత పల్లెల్లో కనిపించే మరొక ముఖ్య విషయం పండుగలు. దీనిలోనే జాతరలు కూడా ఆయా సందర్భాలను బట్టి నిర్వహిస్తుంటారు. భారతదేశంలో హిందూమతం తరతరాలుగా ఉన్న మతం. అన్ని మతాల్లో పండుగలు ఉన్నా ఇతరులకంటే హిందువులకే ఎక్కువ పండుగలున్నట్లు తెలుస్తుంది. కాబట్టే పండుగలు, ఉత్సవాలు, జాతరలు మొదలగు వాటిని పల్లెల్లో నెలకొన్న ఆహ్లాదకర, సామరస్య వాతావరణానికి నిదర్శనంగా చెప్పవచ్చు.

కుల మతాలకు అతీతంగా వేడుకలను, పండుగలను జాతరులను, గ్రామ దేవతా జాతరలను ఏకమత్యంగా జరుపోవడం పల్లెల్లో చాలా ప్రత్యేకం.

ప్రతీ ఊరి చివరలో చెట్టుకింద గట్టుకింద చెరువుగట్టు మీదా గుళ్ళు మనకు కనిపిస్తుంటాయి. నాలుగు బండరాళ్లను ఏర్పాటుచేసి అందులో గ్రామదేవతలను ఉంచి పూజించడం పల్లెటూళ్ళల్లో కనిపించే ఇంకొక అంశం. తమ గ్రామాలను నిత్యం కొంతమంది దేవతలు కాపాడుతుంటారని, అపాయమూ, రోగమూ రాకుండా రక్షిస్తుంటారని వారి నమ్మకం. అందుకనే పోచమ్మ, ఎల్లమ్మ, మైసమ్మ, ముత్యాలమ్మ, నూకాలమ్మ, పెద్దమ్మ మొదలగు దేవతలకి చిన్నచిన్న గుళ్ళు ఏర్పాటు చేసి నిత్యం పూజలు చేస్తుంటారు. పల్లెటూళ్ళు స్వచ్ఛతకి, అమాయకత్వానికి, అనుబంధానికి ప్రతీకలుగా భావించవచ్చు. అంతేగాక పచ్చని ప్రకృతికి నిలయంగా ఉండడంతో పాటు మంచినీరు, మంచి ఆహారం వంటి సదుపాయాలకు కూడా పల్లెటూళ్ళు నిలయాలుగా ఉంటున్నాయి. పల్లె తల్లిలాంటిది. తెలుగుదనానికి మూర్తీభవించిన ప్రతిరూపం. చిన్నప్పటి ఆప్యాయతలు, అనుబంధాలు, సహజ ప్రకృతి దృశ్యాలు, స్నేహాలు..

మారుతున్న కాలంతో పాటు ఆధునీకరణ, సంకేతికత, పారిశ్రామికరణ వంటి వాటి వల్ల పల్లెల్లో సహజ వనరుల క్షీణత ,అలాగే కుటుంబ బంధాల విషయంలో డబ్బు పాత్ర అధికం అవుతున్నప్పటి నుంచి మనుషుల మధ్య స్వార్థం పెరిగి ఈర్ష్య, అసూయ, ద్వేషం ఆవహించి విలువలని మరిచి మనిషి జీవనం సాగిస్తున్నాడు.

### పల్లెటూరి సహజ ప్రకృతి వనరుల కనుమరుగు:

ఒకప్పుడు పల్లెలు ప్రకృతి మాధుర్యంతో నిండి ఉండేవి. పొలాలు, గోదావరి, కృష్ణా వంటి నదులు, చెరువులు , కాల్వలు,పచ్చని కొండలు, వెన్నెల రాత్రుల్లో తడిమే గాలులుఇవి అన్నీ పల్లెటూరి ప్రత్యేకతలు. కానీ మారుతున్న పరిస్థితులు, పెరుగుతున్న జనాభాతో పాటు పారిశ్రామికరణ వంటివి రావడంతో పల్లెల్లో సహజ వనరులు తగ్గిపోతున్నాయి.

### వ్యవసాయ మార్పులు:

సంప్రదాయ , పాత వ్యవసాయ విధాన స్థానంలో రసాయన ఎరువులు, పురుగుమందులతో నిండిన కొత్త వ్యవసాయ విధానాలు వచ్చాయి. పెట్రోలు ఇంజన్ల వల్ల వ్యవసాయ పనులు సులభమయ్యాయి కానీ మట్టి నాణ్యత తగ్గిపోయింది. అంతేకాదు, గణనీయంగా చెట్లు నరికివేయడం, వ్యవసాయ భూములను ఇంటి స్థలాలుగా మార్చడం వల్ల ప్రకృతి అందాలు హరించక పోతున్నాయి.

### నీటి వనరుల క్షీణత:

ఒకప్పుడు గ్రామాల్లో చెరువులు, కుంటలు నీటితో నిండేవి. ఇవి వర్షపు నీటిని నిల్వ చేసేందుకు, భూగర్భజలాలను సమృద్ధిగా ఉంచేందుకు సహాయపడేవి. కానీ ఆధునిక నిర్మాణాల కారణంగా వీటి సంఖ్య తగ్గిపోయింది. బోర్లు పెరగడం, చెరువులను భూసేకరణతో నాశనం చేయడం వల్ల గ్రామాల్లో నీటి కొరత పెరిగింది.

### వాతావరణ మార్పులు

సహజంగా పల్లెల్లో ఉండే వెచ్చని అనుబంధాన్ని, ప్రకృతి అందాన్ని పరిశ్రమల ధూళి, పెరిగిన ఉష్ణోగ్రతలు దెబ్బతీస్తున్నాయి. అడవులు నరికివేయడం వల్ల వర్షపాతం తగ్గి, మూడు, నాలుగు దశాబ్దాల క్రితం ఉన్న పచ్చదనం ఇప్పుడు కనుమరుగైపోతోంది.మానవ సంబంధాల మార్పులుప్రకృతి అందాల మార్పుతో పాటు మనుషుల మధ్య ఉన్న అనుబంధాలు కూడా మారిపోయాయి

### మౌలిక జీవనశైలి మార్పులు:

అంతకుముందు పల్లెటూరి జీవితం అనేది ఒక కుటుంబంలా ఉండేది. ప్రతి ఇంటి మధ్య అనుబంధం గట్టిగా ఉండేది. ఏదైనా మంచి, చెడు జరిగినప్పుడు అందరూ కలిసి ఉండేవారు. కానీ ఆధునికత, సాంకేతికత,నగరీకరణ పెరిగే కొద్దీ ఈ అనుబంధాలు తగ్గిపోతున్నాయి.

వలసలు, ఉపాధి మార్పులు:

పట్టణాలలో ఉపాధి అవకాశాలు పెరగడంతో గ్రామీణ ప్రజలు పెద్దఎత్తున వలస వెళ్తున్నారు. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబ వ్యవస్థలు నడిచేవి. కానీ ఇప్పుడు ప్రతి ఒక్కరూ స్వతంత్ర జీవనాన్ని కోరుకుంటున్నారు. దాంతో కుటుంబ అనుబంధాలు చీలిపోతున్నాయి. పండుగలు, ఉత్సవాల్లోనూ కలిసే సాంప్రదాయం కూడా తగ్గిపోతోంది.

### సాంకేతికత ప్రభావం:

నేటి కాలంలో సోషల్ మీడియా, టెలివిజన్, స్మార్ట్‌ఫోన్లు ప్రజల మధ్య సంభాషణను తగ్గించాయి. ఒకే ఇంట్లో ఉండే వారు కూడా వ్యక్తిగత జీవన విధానాన్ని మించిన సంబంధాలను కొనసాగించలేకపోతున్నారు. ఈ పరిణామం గ్రామీణ జీవనశైలికి కొత్త సవాళ్లను తెస్తోంది.

ఈ సమస్యలను ఎదుర్కోవడానికి కొన్ని మార్గాలను అవలంబించాలి:

పర్యావరణ పరిరక్షణ:

చెట్లను నరికే బదులుగా కొత్తగా నాటాలి,చెరువులను కాపాడాలి.

### పారిశ్రామిక కాలుష్యం తగ్గింపు:

గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమల వల్ల కలిగే నష్టాన్ని తగ్గించాలి.

సంబంధాలను పునరుద్ధరించుకోవడం:

ఉత్సవాలు, పండుగలు, కుటుంబ సమావేశాల ద్వారా బంధాలను బలపరచుకోవాలి.

### గ్రామీణ అభివృద్ధి:

యువత గ్రామాల్లోనే ఉపాధి పొందేందుకు మంచి అవకాశాలను అందించాలి.

గ్రామాల్లో ప్రజలు ప్రకృతిని పూజిస్తారు మనుషులను ప్రేమిస్తారు కానీ మారుతున్న కాలానికి కొనసాగింపుగా గ్రామాల్లో సహజ వనరులు కలుషితమై అంతరించిపోవడం , అలాగే మనుషుల మధ్య స్వార్థం పెరిగి అనుబంధాలు తగ్గిపోవడం, అవసరాల కోసం మాత్రమే మనిషి జీవించడం వలన నేటి ప్రపంచం కలుషిత వలయంలో సాగుతుంది.. పల్లెటూరి అందాలు కనుమరుగైపోతున్నాయి అంటే మన సంస్కృతిలో మార్పులు వస్తున్నాయని అర్థం. కానీ మన పూర్వీకుల జీవన విధానంలో ఉన్న మంచి విలువలను, ప్రకృతి పరిరక్షణ విధానాలను మనం కొనసాగించాలి. ఆధునికతను స్వీకరించాలి కానీ పాత సంప్రదాయాలను పూర్తిగా విస్మరించకూడదు. మన భవిష్యత్ తరాలకు పచ్చని పల్లెలను అందించగలిగి, మానవ సంబంధాలను మరింత బలపరచగలిగితే, అదే నిజమైన అభివృద్ధి అవుతుంది.

పచ్చని పల్లెలే భారతావనికి మణిహారాలు..

జి. అజయ్ కుమార్
కాలమిస్ట్..



# ఘనంగా వివేకానంద విగ్రహావిష్కరణ అర్ధ దశాబ్దపు వేడుక

**వివేకానంద జీవితం ప్రేరణదాయకం: ఎస్పీ యోగేష్ గౌతం**
**కోటకొండ గర్వపడేలా కార్యక్రమం నిర్వహించామని హర్షం**
**నాటి కార్యక్రమ విజయవంతం ప్రతినిత్యం స్ఫూర్తిదాయకం**
**కోటకొండకు తల మాణికం స్వామి వివేకానంద విగ్రహం**

అక్షర విజేత నారాయణపేట/కోటకొండ

కోటకొండా గ్రామం లో స్వామి వివేకానందుడి జీవితం ప్రతి వ్యక్తికి ఆదర్శమని నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. వివేకానందుడి బోధనలు ఆత్మవిశ్వాసానికి, ఉత్తమ జీవితానికి ప్రేరేపితం అన్నారు. నారాయణపేట జిల్లా కోటకొండ లో స్వామి వివేకానంద విగ్రహ ఆవిష్కరణ అర్ధ దశాబ్దపు మహోత్సవం ఘనంగా నిర్వహించారు. సరిగ్గా ఐదేళ్ల క్రితం గవర్నర్ బండారు దత్తాత్రేయ ఈ విగ్రహాన్ని ఆవిష్కరించారు. నభూతో న భవిష్యత్తు అనే రీతిలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని స్మరించుకుంటూ మరోసారి కార్యక్రమం.నిర్వహించారు.అంగరంగ వైభవంగా.. కనివిని ఎరుగని రీతిలో కోటకొండలో విగ్రహావిష్కరణ నిర్వహించారు. దానిని పురస్కరించుకొని యువతలో మరింత ఆత్మవిశ్వాసం ప్రేరేపితం కల్పించాలని లక్ష్యంతో అర్ధ దశాబ్దపు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసంతో తమ జీవితాన్ని సఫలం చేసుకోవాలన్నారు. మానసిక ఉల్లాసం విజయాలకు పునాదులు అని గుర్తు చేశారు. బలమైన జీవనమే భవితకు మార్గదర్శనం అని సూచించారు. ప్రపంచ దేశాలు గర్వించేలా ఉత్తమ జీవితం గడిపిన




స్వామి వివేకానందుడు తరతరాలకు మార్గదర్శనం అని అన్నారు. ప్రతి విద్యార్థి, యువకుడు తమ జీవితంలో లక్ష్యం ఏర్పాటు చేసుకొని దాన్ని సాధించేందుకు పట్టుదలతో కృషి చేయాలని సూచించారు. పట్టుదల క్రమశిక్షణ ఉంటే సాధించలేనిది ఏదీ లేదని, అందుకు వివేకానందుడి జీవితమే ఉదాహరణ అని చెప్పారు. అంతకుముందు స్వామి వివేకానంద విగ్రహానికి గజమాలవేసి పూజా కార్యక్రమం నిర్వహించారు.

నవ యువత యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు మాట్లాడారు. భారతీయ చరిత్ర చాలా గొప్పదని, దానిని ప్రపంచ దేశాలకు విస్తరించిన వివేకుడు స్వామీజీ అన్నారు. ప్రపంచ మహాసభలలో హిందుత్వం గొప్పతనాన్ని చాటి చెప్పిన మహనీయుడు స్వామీజీ అన్నారు. ఈదేశంలో.పేదరికం,అంటరానితనంఅంతరించిపోవాలని లక్ష్యంతో వివేకానందుడు కృషి చేశారన్నారు. నేడు కొనసాగుతున్న మతమార్పిడులను అరికట్టేందుకు పని చేశారన్నారు. ప్రపంచ దేశాలకు భగవద్గీత సారాంశం, సందేశం అందించిన మహనీయుడు అన్నారు. ప్రపంచ దేశాలకు హిందుత్వం గొప్పతనం, విశిష్టతను వివరించిన వివేకానందుడు చిరస్మరణీయుడు అని కొనియాడారు.విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రముఖ్, నవ యువత యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పగుడాకుల బాలస్వామి మాట్లాడారు. ప్రతి యువకుడు లక్ష్యం ఏర్పాటు చేసుకొని పనిచేయాలన్నారు. మన లక్ష్యాలను చేరనీయకుండా కొంతమంది కుట్రలు చేస్తారని, వాటిని అధిగమించినప్పుడే సమాజం లో మన విలువ మరింత పెరుగుతుందన్నారు. నకల్ కొట్టే విధానం మానుకొని సొంత బుద్ధితో పనిచేయాలని.సూచించారు.కార్యక్రమంలో నవ యువత యువజన సంఘం నాయకులు పగుడాకుల రవికుమార్, యంగలి సిద్దు, చెవుల కృష్ణయ్య, యంగలి నవీన్ , బొక్కి సాయిలు, చెవుల రవికుమార్, ఎంగలి సురేందర్, వడ్ల కాలప్ప, జంగం జగదీష్, చెప్ప నరేష్, కిషోర్, చర్లపల్లి ఆంజనేయులు, కమ్మరి మహేష్, బీడీల రాజు, కుమ్మరి వెంకటేష్, చుక్క రాజు ,బొమ్మను పాడు శేఖర్, పగుడాకుల చైతన్య, కంచే కుమార్ ,ఎల్లనోళ్ల రామకృష్ణ, గుండెగారి కాశీనాథ్, కావలి వెంకటేష్, ఎడ్ల కురుమయ్య, బొల్లు రాము, బొడెం బాలు, తిరుపతి యాదవ్ ,బొమ్మను పాడు రవి, పగుడాకుల కృష్ణ, చుక్క గోవిందు, గాజుల సత్యం, రాము నాయక్, గాజుల శ్రీధర్, తీగలి రాజు, వేపూరు విశ్వనాథ్ రెడ్డి, కావలి వెంకటేష్, కోస్గి కరుణాకర్, కోస్గి దస్తప్ప, నరేష్, చరణ్ రెడ్డి, ఇంతియాజ్, బీడీల లక్ష్మణ్, చెవుల నరేష్, దుబాయ్ రమేష్ గుండెగారి శ్రీనివాస్, బూనేడు కాశీనాథ్ కుందేళ్ళ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలుకు నిధుల మంజూరు

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే మేడిపల్లి

అక్షర విజేత,చొప్పదండి:



యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 1100 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసింది ఇందులో భాగంగాచొప్పదండి నియోజకవర్గం లో ఏర్పాటు చేయనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కలు 200 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయడంతో చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు

## కొండాపూర్ గ్రామ రంగస్థల సాంస్కృతిక కళాకారుల కమిటీ ఎన్నిక



అక్షర విజేత: చిగురుమామిడి:

చిగురుమామిడి మండలంలోని కొండాపూర్ లో కళాకారుల గ్రామ కమిటీ ఎన్నిక శ్రీరామోజు రాజ్ కుమార్

తెలంగాణ రంగస్థల సాంస్కృతిక కళాకారుల అసోసియేషన్ చిగురుమామిడి మండల అధ్యక్షుని ఆదేశాల మేరకు మండల కోశాధికారి బింగి లక్ష్మీనారాయణ ఆధ్వర్యం లో నిర్వహించారు.ఇందులో గౌరవ అధ్యక్షులుగా వంగర మల్లేశం,అధ్యక్షులుగా బింగి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులుగా వేమునూరి సత్తయ్య, ప్రధాన కార్యదర్శిగా తౌటు రాజారామ్,కోశాధికారిగా వేమునూరి సంపత్, సహాయ కార్యదర్శిగా చీకుట్ల రాజు,గౌరవ సలాదారుడిగా వేమునూరి భాస్కర్, సభ్యులుగా వంగర చంద్రమౌళి, పెద్దపెల్లి జనార్ధన్, తౌటు గంగారం, వేమునూరి కేదారి,బింగి వెంకటేష్, సున్నం ప్రసాద్, బూర్ల కుమార్, పైడిపల్లి సాయి కుమార్, బైరి శివగంగ యాదవ్ లు ఉన్నారు

# రాయల రవన్న ఆశయాలను సాధిద్దాం

**సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ**

అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి :

రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) ఆశయాలను సాధిద్దామని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ పిలుపునిచ్చారు. సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం కోటగల్లీలోని ఎన్ఆర్ భవన్ లో రాయల సుభాష్ చంద్రబోస్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ మాట్లాడుతూ, భారత విప్లవోద్యమంలో 50 సంవత్సరాలు అజ్ఞాత జీవితం గడిపి, అనేక ప్రజా ఉద్యమాలను నిర్మించిన ఘనత కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న)కు ఉందన్నారు. కామ్రేడ్ రవన్న సుదీర్ఘకాలం ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశాడన్నారు. గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో లక్షలాది ఎకరాల పోడు భూములను గిరిజనులు, నిరుపేద గిరిజనేతరకు సాధించడంలో రవన్న పాత్ర క్రియాశీలకమైందన్నారు. ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించడంలో కామ్రేడ్ రవన్న మార్గదర్శకత్వం అపూర్వమైందన్నారు. రష్యా తరహా పెట్టుబడిదారీ దేశంగా మన దేశముందని, భారతదేశంలో విప్లవం విజయవంతం కావాలంటే ఈ మారిన పరిస్థితి అనుగుణంగా పార్టీ కార్యక్రమం, పందా, నిబంధనావలిని మార్చుకోవాలని సిద్ధాంతికరించిన నాయకుడన్నారు. భారతదేశంలో పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా వర్గ పోరాటాలను ఉధృతం చేయాలని ఆశించారని, తద్వారానే విప్లవం విజయవంతం అవుతుందని కామ్రేడ్ రవన్న




సిద్ధాంతికరించారన్నారు. నేడు దేశంలో మనవాద, మతోన్మాద ఫాసిజం అత్యంత ప్రమాదంగా మారిన నేపథ్యంలో శ్రామిక, కష్టజీవుల సమైక్య, బలమైన ఉద్యమ నిర్మాణాలు అత్యంత ఆవశ్యకమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు ఎం.నరేందర్, డి. రాజేశ్వర్, డి.కిషన్, ఆల్గొట్ రవీందర్, జిల్లా కార్మిక నాయకులు బండారి లక్ష్మణ్,జి.శివకుమార్,కిరణ్ కుమార్,చరణ్,ఎస్.శివకుమార్,మాధవి, రవి కిరణ్, సిఎల్సి జిల్లా నాయకులు స్వామి, పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెర్ల ఆనంద్ కుటుంబాన్ని పరామర్శించిన ఆది శ్రీనివాస్



అక్షర విజేత, వేములవాడ / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :

వేములవాడ పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది చెర్ల ఆనంద్ కుమార్ ఇటీవల మరణించగ ఆదివారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ వారి దినకర్మలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు.



# ఎంపీ అర్వింద్ మతిభ్రమించింది మాట్లాడుతున్నారు

**జిల్లాకు ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలి**
**నుడా చైర్మన్ కేశ వేణు**




అక్షర విజేత , నిజామాబాద్ ప్రతినిధి

నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని నుడా చైర్మన్,కాంగ్రెస్ నగర అధ్యక్షుడు కేశ వేణు అన్నారు. జిల్లా కాంగ్రెస్ భవన్ లో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాకు ఎంపీ అర్వింద్ ఎన్ని నిధులు,ఎన్ని రైల్వే పనులు తీసుకొచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. అర్వింద్ ఎంపీగా గెలవడమే మిరాకిల్ అని ఎద్దేవా చేశారు. మోడీ హవాలో గెలిచిన ఆయనకు మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిపై విమర్శలు చేసే అర్హత లేదన్నారు. గుత్ప, అలీసాగర్,తెలంగాణ యూనివర్సిటీ,మెడికల్ కళాశాల వంటి ఎన్నో పనులు సుదర్శన్ రెడ్డి చేశారని గుర్తు చేశారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడం ఖాయమన్నారు. బైంసా అల్లర్లు ఇక్కడ చూపించి గత ఎన్నికల్లో బీజేపీ 28 సీట్లు గెలిచిందని విమర్శించారు. నిజాం షుగర్స్ ఫ్యాక్టరీని బీఆర్ఎస్,బీజేపీ నాశనం చేశాయని ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ విమర్శించారు. ఫ్యాక్టరీని తెరిపిస్తామని మభ్య పెట్టారన్నారు. గతంలో తమ ప్రభుత్వం తాగు సాగునీటి రంగాల కోసం విశేష కృషి చేసిందన్నారు. నందిపేటలో సెజ్ కోసం 400 ఎకరాల భూమి ఇచ్చిందన్నారు. అర్వింద్ ఒక్క ఇండస్ట్రీనైనా తీసుకొచ్చావా..? యువతకు ఒక్క ఉద్యోగమైనా ఇచ్చావా..? అని ప్రశ్నించారు. అహంకారపూరిత వ్యాఖ్యలు సరికావని ఆయన హితవు పలికారు. నియోజకవర్గానికి ఒక్క నాలుగు లేన్ల రోడ్డునైనా తీసుకొచ్చావా అని అన్నారు. అర్వింద్ మాటలు ఆడవాళ్లు నీటి కోసం గొడవపడినట్లు ఉన్నాయని ఎద్దేవా చేశారు.ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ రాజారెడ్డి, ఎన్ఎస్ యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భట్టు వేణురాజ్ తదితరులున్నారు.

# సర్కారు బడిలో కార్పొరేటు స్థాయి విద్య..

- సబ్జెక్టుపై పట్టు.. పోటీ పరీక్షల్లో రాణించేందుకు తొలిమెట్టు...
- కొనసాగుతున్న స్మార్ట్ తరగతులు..
- విద్యార్థినుల భవితకు బంగారు భవిష్యత్తు...
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రత్యేక చొరవతో కేజీబీవీల్లో ప్రత్యేక శిక్షణ...



**అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

చూడడానికి సర్కారు బడులు కానీ వాటిలో కార్పొరేట్ స్థాయి వసతులు అందిస్తూ ఆంగ్ల మాధ్యమం ద్వారా గుణాత్మక విద్యను అందిస్తుంది. ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు వివిధ సబ్జెక్టుల్లో పట్టు సాధించేలా.. పోటీ పరీక్షల్లో రాణించేలా ప్రత్యేక ప్రణాళిక ప్రకారం శిక్షణ కొనసాగుతుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రత్యేక చొరవతో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు (కేజీబీవీ) ల్లోని విద్యార్థులకు ఉత్తమ బోధనా తరగతుల ప్రక్రియ ముందుకు సాగుతుంది. విద్యార్థులకు భవితకు బంగారు బాట పడనుంది.


**13 విద్యాలయాల్లో ..**

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రభుత్వ విద్యా సంస్థలు, దవాఖానాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో తరచూ తనిఖీలు చేస్తూ పాఠ్యాంశాల బోధన, వసతులు తదితర అంశాలను పరిశీలిస్తున్నారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ పాఠ్యాంశాలపై ఆరా తీస్తున్నారు. స్వయంగా పలు పాఠ్యాంశాలు బోధిస్తూ విద్యార్థుల అనుమానాలను నివృత్తి చేస్తున్నారు ఇందులో భాగంగా ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు సబ్జెక్టుపై పట్టు సాధించేలా.. పోటీ పరీక్షల్లో విజయం సాధించేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. బేటి బచావో.. బేటి పడావో.. కింద జిల్లాలోని 13 కస్తూర్బా గాంధీ బాలికాల విద్యాలయాల్లోని 8, 9, 10 వ తరగతులు, ఇంటర్ ఫస్టియర్, సెకండ్ ఇయర్ కు చెందిన మొత్తం 3,265 విద్యార్థులకు రూ. 50 లక్షల నిధులతో ఐఎఫ్పీ ( ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్) ద్వారా ఇంటర్నెట్ సదుపాయంతో గణితం, ఫిజిక్స్, సైన్స్ ఇతర పాఠ్యాంశాల్లో అన్ అకాడమీ ద్వారా ఆంగ్ల మాధ్యమంలో బోధించేలా ఒప్పందం చేసుకున్నారు. ప్రతి రోజు గంట పాటు వీడియో క్లాసులు విద్యార్థులకు విద్యాలయాల టీచర్ల సమక్షంలో చూయిస్తున్నారు. ఆయా సబ్జెక్టుల్లో వచ్చే అనుమానాలను ప్రత్యేక సమయం తీసుకొని నివృత్తి చేసుకుంటున్నారు

**పోటీ పరీక్షలే లక్ష్యం..**

ప్రభుత్వ విద్యాలయాల్లో ప్రధానంగా పేద, మధ్య, ఇతర తరగతి విద్యార్థులు చదువుతారు. వారికి ఐఐటీ, జేఈఈ, నీట్ ఫౌండేషన్ కోర్సు, ఇతర ఉన్నత సంస్థల్లో ప్రవేశాలు పొందేలా శిక్షణ అందిస్తున్నారు. పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందిస్తుండడంతో వారి భవిష్యత్తుకు బంగారు బాటలు పడుతున్నాయి. ఉత్తమ సంస్థలో ఆధ్వర్యంలో కొనసాగుతుండడంతో విద్యార్థినులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆయా సబ్జెక్టుల్లో పట్టు సాధిస్తున్నారు. అన్ని పోటీ పరీక్షల్లో రాణించేలా తర్ఫీదు పొందుతున్నారు. తమ పిల్లలకు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేలా శిక్షణలతో విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రత్యేక కథనం..



### విద్యార్థులకు ఎంతో మేలు..

**సందీప్ కుమార్ ఝా, రాజన్న సిరిసిల్ల కలెక్టర్...**



అకాడమీ ఆధ్వర్యంలో ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాల విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం కొనసాగుతుంది విద్యార్థులు సబ్జెక్టుపై పట్టు సాధిస్తూనే పోటీ పరీక్షల్లో రాణించేందుకు ఉపయోగపడుతుంది. విద్యార్థులందరూ శిక్షణను సద్వినియం చేసుకొని అన్ని పరీక్షల్లో రాణించాలి, ఉన్నత స్థానాలకు వెళ్లి తల్లిదండ్రుల ఆశలు, ఆశయాలు నెరవేర్చాలి.

### సబ్జెక్టులపై మంచి అవగాహన..

**జీ హర్షిత, బైపిసి సెకండ్ ఇయర్ విద్యార్థిని, రుద్రంగి కేజీబీవీ**



మాకు ప్రతిరోజు తరగతి గదులు గంట పాటు శిక్షణ కొనసాగుతుంది. ప్రతి సబ్జెక్టులో బేసిక్ అంశాల నుంచి వివరణ ఇస్తున్నారు. దీంతో ప్రతి అంశంపై సంపూర్ణ అవగాహన ఏర్పడేందుకు ఉపయోగపడుతుంది. అనుమానాలను సైతం నివృత్తి చేస్తున్నారు.

### కలెక్టర్ కు కృతజ్ఞతలు..

**పీ శ్రీహర్షిణి, 10 వ తరగతి, సిరిసిల్ల కేజీబీవీ**



మాకోసం ప్రత్యేక ప్రణాళిక ప్రకారం శిక్షణా తరగతులు అందిస్తున్నారు. దీంతో మేము పోటీ పరీక్షల్లో విజయం సాధించేందుకు ఒక మార్గం ఏర్పడుతుంది. మా ఉపాధ్యాయుల సమక్షంలో బోధన కొనసాగుతుండడంతో ఎంతో మేలు చేకూరుతుంది. మంచి కార్యక్రమాన్ని అమలు చేస్తున్న ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్ గారికి కృతజ్ఞతలు.

# ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత..

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...







**అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత ఉంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మల్యాల గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో రాజగోపురం ప్రతిష్టాపన మహోత్సవంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ జీయర్ స్వామి వారిని కలిసి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం వారితో కలిసి రాజగోపుర ప్రతిష్టలో పాల్గొన్నారు. వెంకటేశ్వర స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత ఉంటుందని, స్వామి దీవేనలతో అందరు సంతోషంగా ఉండాలని అన్నారు. అనంతరం వారిని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.

**ఆకట్టుకున్న చిన్నారుల నృత్య ప్రదర్శన..**

మల్యాల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం ఆలయ రాజగోపుర ప్రాణ ప్రతిష్ట వేద మంత్రాల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రతిభ విద్యాలయం చిన్నారుల నృత్య ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.



# ఆరు నెలల్లో వంతెన నిర్మాణం పూర్తి చేస్తాం..

**ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుదారుల రాయితీని సద్వినియోగం చేసుకోవాలి...**
**ఎండింగ్ పనులన్నీ త్వరితగతిన పూర్తి చేస్తాం...**
**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్...**
**రూ. 6 కోట్ల 85 లక్షలతో బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన...**
**హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా...**





అక్షర విజేత, వేములవాడ రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :

తిప్పాపూర్ నుంచి వేములవాడ పట్టణాన్ని అనుసంధానం చేసే రెండో వంతెన నిర్మాణాన్ని ఆరు నెలల్లో పూర్తి చేయిస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ రెండో బ్రిడ్జి నిర్మాణానికి రూ. 6 కోట్ల 85 లక్షల వ్యయంతో ఆదివారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ మల్రిపెల్లి రిజర్వాయర్, కలికోట సూరమ్మ చెరువు రిజర్వాయర్, లచ్చపేట రిజర్వాయర్, చందుర్తి మోత్కరావుపేట రోడ్డు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయిస్తున్నామని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారం, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చొరవతో భారీగా నిధులను ఈ ప్రాంత అభివృద్ధికి మంజూరు చేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల వేములవాడ పట్టణంలో సుమారు రూ. 700 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. రూ. 47 కోట్లతో రోడ్డు వెడల్పు, రూ.35 కోట్లతో నిత్య అన్నదాన సత్రం, ఆలయ విస్తీర్ణ చేపడుతున్నామని పేర్కొన్నారు. భక్తులకు శీఘ్రంగా దర్శనం కలిగించేలా ఆలయ విస్తరణ చేపడుతున్నమని విప్ తెలిపారు. మే నెలలో శృంగేరి పీఠాధిపతి విధు శేఖరశర్మ వేములవాడ కు రానున్నారని వెల్లడించారు. ఆలయ నిర్మాణ సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా స్వామి వారి దర్శనాన్ని భీమేశ్వర ఆలయంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. ఉత్తమ విద్య అందించేలా రుద్రంగి మండల కేంద్రంలో ఎటీసి కాలేజ్, మేడిపల్లి జూనియర్ కళాశాల మంజూరు చేయడం జరిగిందని వివరించారు. బ్రిడ్జి నిర్మాణంలో నష్టపోయే వారికి తప్పకుండా నష్టపరిహారం చెల్లిస్తామని వెల్లడించారు. నష్టపోయే వారికి భూసేకరణ చట్టం ప్రకారం తప్పకుండా న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ తో పనుల్లో కొంత జాప్యమైందని చెప్పారు. దుకాణాలు పూర్తిగా కోల్పోతున్న వారికి మధ్య మార్గం ద్వారా ప్రత్యామ్నాయం చూస్తున్నామని తెలిపారు. రైల్వే లైన్లో భూమి పోతున్న వారికి కూడా తప్పకుండా న్యాయం చేస్తామని విప్ స్పష్టం చేశారు. త్వరలోనే లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. బస్





డిపో పక్కన ఆగిపోయిన ఇళ్ల నిర్మాణం చేపడతామని తెలిపారు.

**రూ. 80 లక్షలతో మార్కెట్ సముదాయం..**

వేములవాడ పట్టణంలోని రెండవ బైపాస్ రోడ్ లో రూ. 80 లక్షలతో అన్నీ ఒకే రకంగా కూరగాయల సముదాయం ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. కొనుగోలు దారులు, అమ్మకం దారులకు ఉపయోగపడేలా, సౌకర్యంగా ఉండేలా నిర్మాణాలు చేయిస్తామని విప్ తెలిపారు. వేములవాడ పట్టణంలో ప్రతి వార్డులో 10 లక్షలతో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని ప్రకటించారు. ఇప్పటికీ పట్టణంలో 34 సంఘ భవనాల నిర్మాణాలకు నిధులు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. నిత్యం తాను ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటున్నారు. కోనరావుపేట మండల పరిధిలో త్వరలోనే పెండింగ్లో ఉన్న బ్రిడ్జిల నిర్మాణాన్ని చేపడతామని ప్రకటించారు. వేములవాడ పట్టణంలో గంగమ్మ దేవాలయానికి నడిచిపోయేలా ఒక ట్రాక్ ఏర్పాటు చేస్తామని విప్ తెలిపారు. ప్రజలు తమ ప్లాట్లను క్రమబద్ధికరించుకునేందుకు ప్రభుత్వం ఈ నెల 31వ తేదీ వరకు అవకాశం కల్పించిందని పేర్కొన్నారు. అర్హులైన వారందరూ తప్పకుండా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. తద్వారా 25 శాతం రాయితీ కల్పిస్తారని తెలిపారు. వేములవాడ నియోజకవర్గంలో అర్ధాంతరంగా ఆగిపోయిన అన్ని పనులను పూర్తి చేస్తామని విప్ ఆది శ్రీనివాస్ హామీఇచ్చారు.

**ప్రభుత్వ విప్ ప్రత్యేక శ్రద్ధతోనే.. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా...**

వేములవాడలో దాదాపు 10 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక శ్రద్ధతోనే పనులు ప్రారంభమయ్యాయని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి, ఆయా శాఖ మంత్రులను ఒప్పించి బ్రిడ్జి నిర్మాణ పనులకు ప్రభుత్వ విప్ నిధులు మంజూరు చేయించారని గుర్తు చేశారు. భూసేకరణ ఇతర పనులను రెండు నెలల్లో పూర్తి చేసిన వేములవాడ ఆర్డీవో, తహసిల్దార్, ఆర్ అండ్ బి, మున్సిపల్ శాఖ, నీటిపారుదల అధికారులను కలెక్టర్ అభినందించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ డీఈ శాంతయ్య, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, డిఈ శాంతయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, పాలకవర్గ సభ్యులు తదితరులు ఉన్నారు.

## భారతీయ విద్యా నికేతన్ స్కూల్ మోస్రా పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి

మోస్రా భారతీయ విద్యానికేతన్ హై స్కూల్ 1996-97 బ్యాచ్ విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని అపూర్వంగా జరుపుకున్నారు. చదువులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించుకున్నారు. శాలువా,పూల దండలు వేసి,మెమెంటో అందజేసి గురువులు,రంగారావు అనసూయ, శివసచరణ్, హరిచర్సన్, వెంకటేష్, సంజీవ్, గోపాల్, నాగభూషణం, సాయిలు,విజేందర్,సరూప,పాదాలకు నమస్కరించారు. నగరంలోని ఓ ఫంక్షనల్ లో ఎంతో ఉల్లాసంగా గడిపారు. ఎవరు ఎక్కడ,ఏ రంగంలో స్థిరపడ్డారో సమ్మేళనంలో పరిచయం చేసుకున్నారు. ఆనాటి తీపి గుర్తులను నెమరు వేసుకుంటూ సంతోషంగా గడుపుతారు. పాఠశాల ద్వారా తాము ఇంత మంది కలవడం సంతోషం గా ఉంది అని అన్నారు.అందరు కలిసి భోజనాలు చేశారు. ఎంతో మందిని ఉన్నతులుగా తీర్చిదిద్దిన భారతీయ విద్యా నికేతన్ హై స్కూల్ రుణం తీర్చుకోలేనిదని విద్యార్థులు అన్నారు. గురువులకు ఎప్పటికీ రుణపడి వుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## జన హృదయ నేత బుయ్యని శీనన్నకు నేడు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు



**తాండూరు వ్యవసాయం మార్కెట్ చైర్మన్ పట్లోళ్ల నీరజ బాల్ రెడ్డి బొట్టు నర్సింలు, పెరిమాళ్ల వెంకటరెడ్డి**

అక్షర విజేత, తాండూరు

జన హృదయ నేత ఆర్బిఐఎల్ ఫౌండర్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు శుభాకాంక్షలుఆదివారం సాయంత్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చైర్మన్ పట్లోళ్ల నీరజ బాల్ రెడ్డి , బొట్టు నర్సింలు పెరిమాళ్ల వెంకటరెడ్డి, ఆధ్వర్యంలో ముందస్తుగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జన హృదయ నేత ఆర్బిఐఎల్ ఫౌండర్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తాండూరు నియోజకవర్గ ప్రజలకు శ్రేయోభిలాషులు,ఆత్మీయులకు, ఆప్తులకు, మిత్రులకు విజ్ఞప్తి...ఈరోజు నా జన్మదినం సంధర్బంగా నాకు శుభాకాంక్షలు తెలపడానికి వచ్చే వారందరూ శాలువలు, బొక్కేలు, పూలమాలలు సుకురాకండి..వాటి బదులు కాలేయ వ్యాధితో బాధపడుతున్న 9 నెలల వశిష్టకు తోచిన సహాయం చేయవలసిందిగా విజ్ఞప్తి...

మీ
బుయ్యని శ్రీనివాస్ రెడ్డి.

## ఎస్ఆర్ కాలేజీ విద్యార్థిపై హస్టల్ వార్డెన్ దాడి

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ కాలేజీలో హాస్టల్ విద్యార్థిపై వార్డెన్ దాడి చేశాడు. ఈ సంఘటన అదివారం సాయంత్రం జరిగింది. నిర్మల్ జిల్లా కేంద్రానికి చెందిన వాహజుద్ధిన్ (17) ఇంటర్మడియట్ ద్వితియ సంవత్సరం చధువుతున్నాడు. పరీక్షల నేపథ్యంలో వాహజుద్ధిన్ హస్టల్ లో ఉండి చదువుతున్నాడు. చదువకుండా నిద్ర



### పోలిస్ స్టేషన్‌లో తల్లిదండ్రుల ఫిర్యాదు

పోతున్నాడని అదివారం హాస్టల్ ఫ్లోర్ ఇంచార్జ్‌పై నిఖిల్ అనే వార్డెన్ కొట్టడంతో గాయాలయ్యాయి. తాను రంజాన్ మాసం సంధర్బంగా ఉపవాసం ఉంటూ చదువుతుండగా తనను అకారణంగా కొట్టడాని వాహజుద్ధిన్ తల్లిధండ్రులకు పోన్ లో ఫిర్యాదు చేశారు. కుటుంబ సభ్యులు హాస్టల్ కు వచ్చి ప్రిన్సిపాల్ తో పాటు వార్డెన్ లను నిలదీశారు. అప్పటికే వార్డెన్ ను అక్కడినుంచి పంపించేశారు. అయితే కుటుంబ సభ్యులు నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లో వార్డెన్ పై ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై స్థానికంగా ఉన్న ప్రిన్సిపాల్ హన్మంత్ రావు ను వివరణ కోరగా హస్టల్ లో ఎలాంటి ఘటన జరుగలేదని చెప్పడం విశేషం.



